# 4

# కృతజ్ఞతగల ఉపదేశకులు

## (1 థెస్సలొనీకయులకు 2:13-20)

పౌలు థెస్సలొనీకయులతో ఒక ప్రత్యేకమైన సంబంధాన్ని ఏర్పరుచుకున్నాడు. 2:13-20ల్లో, పౌలు థెస్సలొనీకయులను క్రీస్తునందు తన సహోదరి మరియు సహోదరులుగా కలిగియుండుటను గూర్చిన ఆనందమును వ్యక్తపరిచాడు. ఈ సంబంధమేమనేది పౌలు, సిల్వాను మరియు తిమోతియు ఫిలిప్పీనుండి పంపివేయబడిన తరువాత థెస్సలొనీకయకు వెళ్ళుటవలన ఏర్పడిన సాధారణమైన సంబంధము కాదు, యిది వారు కలిసియున్నంతవరకు వర్థిల్లి తరువాత వారు విడిపోగానే వాడిపోయేటటువంటి తాత్కాలికమై సహవాసము కాదు. యిది జీవితకాలమంతయు ఉండు బంధమునకంటే కూడ ఎక్కువైనది; ఇది నిరంతరము ఈ ఉపదేశకులైన వారి మనస్సులో ఉన్న నిత్య సహవాసము.

మనము యితరులకు బోధించునప్పుడు, మనము మన తోటి క్రైస్తవులకు సలహాలు ఇచ్చినప్పుడు, దేవుని సంకల్పమును నెరవేర్చునట్లు యితరులను ప్రోత్సహించినప్పుడు, మనము నిత్యసంబంధాలను నిర్మించుకొనుచున్నాము. బోధించుట, సలహా ఇచ్చుట, మరియు యితరులను ప్రోత్సహించుట అనేవి దేవుడు సంఘము పనిచేయాలని కోరుకున్న విధానములలో విలువైనవి.

### దేవుని వాక్యమును పని చేయనియ్యుడి (2:13)

ఉపదేశకుడు దేవుని వాక్యమును అనుసరించినప్పుడు ఏమి జరుగును? ఉపదేశకులు దేవుని వాక్యమును అనుసరించిన ప్రకారము విద్యార్థులు వారి ఉపదేశకులను అనుసరించినప్పుడు ఏమి జరుగును? అద్భుతమైన విషయాలు జరుగును! ప్రసంగించుట వారికొరకై దేవుని యొద్దనుండి వచ్చిన సందేశమని గ్రహించి మరియు దేవుని వాక్యము ద్వారా తమ్మును తాము అప్పగించుకొనినప్పుడు దేవుడు వారి జీవితములలో పని చేయుట ప్రారంభించును. జీవితము నిత్యత్వమునకు మార్పు చెందును!

1:2, 3 యొక్క కృతజ్ఞతగల ఆలోచనలు 2:13లో తిరిగి పరిచయం చేయబడి విస్తరించబడింది. 13వ వచనములో పౌలు, తాను మరియు యితర ఉపదేశకులు ఎల్లప్పుడు దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించడానికైన ప్రత్యేకమైన కారణాన్ని జ్ఞాపకము చేసాడు: ఈ ప్రజలు సువార్తకు ప్రతిస్పందించిన విధానమిదే. దేవుడు వారికొరకు సందేశమును కలిగియున్నాడు అనే విషయం థెస్సలొనీకయాలో ఉన్న క్రైస్తవులను ప్రభావితం చేసింది. వారి క్షేమమును గూర్చి దేవుడు అక్కర కలిగియున్నాడని మరియు దీనిని యేసు యొక్క రక్షించు కార్యక్రమములో ప్రదర్శించాడని దీని అర్థం. దేవుడు వారికి సహాయం చేయాలనుకుంటున్నాడని మరియు వారియొక్క నిత్యమైన గమ్యస్థానమునకు వారిని సిద్ధపరుచుచున్నాడని వారు ఒప్పుకొని నమ్మిరి. ప్రతిఫలముగా, దేవుడు ఏదైతే వారిని చేయాలనికోరుకున్నాడో అది వారికి ప్రధానమైనది. వారికొరకై నేరుగా దేవుని యొద్దనుండి వచ్చిన సందేశముగా సువార్తను ఆదరించిరి!

యితరులు దానిని తమ జీవితాలలో కూడ పనిచేయాలని కోరుకునేలా దేవుని వాక్యము బోధించుట ద్వారా, దానిని గూర్చి ఆతృత కలిగియుండుట ద్వారా దేవుని వాక్యమును మీలో పని చేయనియ్యుడి. దేవుని వాక్యమును పని చేయనియ్యుడి – అది ప్రతి క్రైస్తవుని మరియు స్థానిక సంఘమునంతటిని మార్చును.

## విశ్వాసులైన వారిని అనుసరించుడి (2:14, 15ఎ)

దేవుడు మన జీవితములకై ప్రణాళికను కలిగియున్నాడని గ్రహించినటువంటి భావోద్వేగములో సువార్తను అంగీకరించుట ఒక విషయమైయుండగా, ఇబ్బందికరమైన పరిస్థితులలో కూడ దేవుని సందేశమునకు నమ్మకముగా నిలిచి యుండుటయనేది పూర్తిగా వేరొక విషయము. దీనికి “నా కుటుంబము వ్యతిరేకించినట్టయితే నేనేమి చేద్దును?”; “నా జత పనివారు తిరుగుబాటు చేసినట్టయితే నేను దానినెట్లు స్వీకరించెదను?”; “నిజముగా నేను సాతాను నాశనము చేయుటకు నా వంతు ప్రయత్నించునటువంటి జీవితమును ప్రారంభిచాలా?” అనే ప్రశ్నలకు సమాధానమిచ్చుటయనేది నూతన క్రైస్తవులకును మరియు దూరదృష్టిగల క్రైస్తవులకును మంచిది.

శ్రమలకు థెస్సలొనీకయులోని క్రైస్తవులు ఎట్లు స్పందించిరి? వారు వాటిని సహించిరి; వారు నమ్మకముగా నిలిచియుండిరి (2:14, 15ఎ). కొన్ని దేశాలలో బహిరంగముగా ఆరాధించుటయనేది నిషేదించబడింది. అటువంటి షరతుల మధ్య క్రైస్తవ జీవితమును జీవించుట సాధ్యం కాదని అనుకొంటాం. ఏదిఏమైనప్పటికిని, ఏ పరిస్థితులలోను మనము దేవుని సేవించగలము మరియు ఆయనను సంతోషపెట్టగలము – శ్రమలలోనైనా లేక దాస్యములోనైనా.

కొంతమంది ప్రజలు తమ విశ్వాసమును బట్టి హింసించబడిరని మరియు మనమే పరిస్థితులోనైనా నమ్మకంగా ఉండాలని దేవుడు కోరుకొనుచున్నాడని గుర్తుచేసుకుంటూ మనము కలిగియున్న స్వాతంత్ర్యమునకై దేవునికి కృతజ్ఞతాస్తుతులు తెలుపవలసినవారమైయున్నాము! కఠినమైన పరిస్థితులు మరియు యిబ్బందులనుబట్టి దేవుని సేవించుట విడిచిపెట్టుటకు కలుగు శోధనలను మనం తప్పక నిరోధించవలసినవారమై యున్నాము. బంధువులు, స్నేహితులు లేదా సహోదరులనుండియైనను వచ్చిన వ్యతిరేకతలు లేదా భేదాలు మనము నమ్మకంగా కొనసాగుటను అడ్డగించరాదు.

థెస్సలొనీకయులు శ్రమలలో కూడ విశ్వాసములో నిలిచియుంటూ, వీరు విశ్వాసులైన దేవుని సేవకుల పెద్ద వరుస – అనగా ప్రవక్తలు, యేసు క్రీస్తు, యూదలైన క్రైస్తవులు, పౌలు మరియు వారి యొక్క యితర బోధకులను అనుసరించుచున్నారు. మనము ప్రభువుని అనుసరించుటను విడిచిపెట్టుటకు శోధించబడినప్పుడు మనము విశ్వాసులమై నిలిచియుండుటకు ప్రోత్సహించబడులాగున బైబిల్‌లోని ఒకప్పటి మరియు నేటి విశ్వాసులై స్త్రీ మరియు పురుషులను జ్ఞాపకము చేసుకొనవచ్చును.

అవిధేయ లోకములో ఉన్న నోవాహు మరియు ఆయన భార్యను జ్ఞాపకము చేసుకొనండి; ఇశ్రాయేలీయుల యొక్క తిరుగుబాటు లోకములో ఉన్న మోషేను జ్ఞాపకము చేసుకొనండి; బబులోనులోని పరదేశీయుల మధ్య ఉన్న దానియేలును జ్ఞాపకము చేసుకొనండి. వారు దేవుని సేవించి, వేలసంవత్సరాల తరువాత, మరియు వేల మైళ్ళ దూరంలోని మనవంటి

ప్రజలకు మాదిరిగా సేవచేసిరి. తన కుటుంబము మాత్రమే వినుచున్నప్పటికిని నోవాహు ప్రకటించుచునేయుండెను. విగ్రహారాధికులైన ఐగుప్తీయుల మధ్య పెరుగుతున్నప్పుడు మరియు అవిధేయులైనవారిని అరణ్యముగుండా నడిపించుచున్నప్పుడును మోషే నమ్మకంగా ఉన్నాడు. దేవుని సేవించుట చట్ట వ్యతిరేకమైనప్పటికి మరియు అసాధరణమైనప్పటికిని దానియేలు దేవుని సేవించుటయందు కొనసాగాడు. మనము నిర్లక్ష్యముచేయబడినను, తిరుగుబాటుచేయబడినను, దూషించబడినను, లేదా మన విశ్వాసమును బట్టి మనము హింసించబడినను మనము దేవుని సేవించుటయందు కొనసాగినట్టయితే మనము ప్రఖ్యాతిగాంచిన విశ్వాసుల యొక్క అడుగుజాడలను అనుసరించినవారమౌతాం.

## వ్యతిరేకతను ఎదురుచూడు (2:15బి, 16)

దేవుని విశ్వాసులై వారిని హింసించినవారు దేవునికి వ్యతిరేకులు, కానీ వారు సమస్త ప్రజల ప్రయోజనముకొరకు వాటిని కూడ వ్యతిరేకించిరి. పరిశుద్ధులను ఆటంకపరచుటకు, వారి సందేశమేమనగా, సాతాను మార్గము మేలైనది, మరియు దేవుని మార్గము చాలా కష్టమైనది అని చెప్పుటయే. కాబట్టి, దేవుని యిష్టమును నెరవేర్చుటకు బదులు వారు దయ్యము యొక్క యిష్టమును నెరవేర్చుటకు ప్రోత్సాహకరమైయున్నది అనే సందేశమును క్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకును పంపిరి.

పాపము యొక్క ప్రతిఫలము ఎల్లప్పుడు చెడ్డగానే యుండును. అదే పాపము యొక్క స్వభావము. దాని పర్యవసానము ఎల్లప్పుడు సంతోషకరమైనవి కావు; మరియు వారు హింసించువారి కొరకే ఉన్నారు. ఈ క్రైస్తవులు దేవుడు తమను గూర్చి ఆలోచించుట లేదు, మరియు వారి యొక్క హింసలను గూర్చి ఎరిగియుండలేదని, తమ మేలుకోరలేదని ఆలోచించులాగున శోధించబడియుండవచ్చును. కానీ ఆయనకి సమస్తము తెలుసు మరియు ఆయన వారి క్షేమమును కోరుకొని వారి యెడల శ్రద్ధ కలిగియున్నాడు; కానీ వారి ఆలోచనలు ఆయనకు దుఃఖమును మరియు కోపమును కలిగించెను.

మనము వ్యతిరేకతను ఎదురు చూడవచ్చు. ఏవిధముగానైతే, ఆయన ఆశించినది మనము చేసినప్పుడు దేవుడు సంతోషిస్తాడో, సాతాను అనువాడు దుఃఖిస్తాడు. సాతాను నీవు చేయు ప్రతి మంచి పనిని, నీవు చెప్పు ప్రతి మంచి మాటను, నీవు చేయు ప్రతి మంచి ఆలోచనను వ్యతిరేకించుటకు ప్రయత్నిస్తాడు. అట్టి మంచి క్రియలను నిరోధించడానికి అతడు ఎవరినైనా ఉపయోగించుకొనును. సాతాను మిమ్మును వ్యతిరేకించునప్పుడు ఆశ్చర్యపడకుడి, మీరు అట్టి వ్యతిరేకతను ముందుగానే ఎదురు చూడవచ్చు.

అయితే పాపమనేది కొన్ని విధానాలలో ఆకర్షణీయముగా యుండగా, దాని ప్రతిఫలము ఎల్లప్పుడు కూడ మరణము లేదా దేవునియొద్దనుండి ఎడబాటు ఎందుకనగా, "పాపమువలన వచ్చు జీతము మరణము" (రోమీయులకు 6:23). కొన్నిసార్లు మనము పాపము యొక్క మరణకరమైన పర్యవసనాలను మరచిపోతాము. చాలా మంది – చివరకు క్రైస్తవులు కూడ మనము పాపముతో కొనసాగవచ్చు, లేదా దానివలన వచ్చు చెడ్డ ప్రతిఫలమేమియు ఉండదని అనుకుంటాం. మన పాపము మరణమునకు కారణమైనది – దేవుని కుమారుని యొక్క మరణమునకు కారణమైనది. ఇది ఎంతో తీవ్రమైనది. దేవుని మార్గము వలన ఈ జీవితములో లాభాలు కలవు మరియు దేవునితో పాటు నిత్యజీవమందు కూడ ప్రతిఫలము లభించును.

మనము క్రైస్తవ జీవితము జీవించుచున్నట్టయితే వ్యతిరేకత ఎదురుచూడదగినదే, కానీ అదే సమయంలో మన దేవునితోను ఆయన ప్రజలతోను నిత్య ఆనందమును ఆశించవచ్చు.

## సహోదరులను ప్రేమించుడి (2:17, 18)

థెస్సలొనీకయా క్రైస్తవుల చుట్టూ ఉండుటకు కొంతమంది ప్రజలు అస్యహించుకొని నప్పటికిని, కొందరు వారితోనుండుటకు ఆనందించిరి, వారి క్రియలను కొందరు వ్యతిరేకించినట్లే, యితరులు వాటిని మెచ్చుకొనిరి. పౌలు, సిల్వానను మరియు తిమోతియు థెస్సలొనీకయాలోని సహోదరులనుండి విడిపోయినవారైయుండి, తిరిగి వారితో మరలా ముఖాముఖిగా కలయుటకు యిష్టపడిరి మరియు అట్టి విషయమును వారికి తెలియనిచ్చిరి.

యిక్కడ మనము యితర ప్రదేశాలలోయున్న సహోదరులను ప్రోత్సహించడానికి వ్రాసే లేఖలలో మరియు వారితో మన సంభాషణలు చేర్చుటకు ఉపయోగపడే మరొక విలువైన సందేశము కలదు. అదేమనగా, మేము వారిని చాలా కోల్పోయియున్నాము, మేము తిరిగి వారితో ఉండాలనుకుంటున్నాము. యితరులు మీ గూర్చి ఆలోచించకపోయినను, మేము మీ గూర్చి చాలా గొప్పగా ఆలోచించాము! సహోదరులకు యిట్టి భావాలను వ్యక్తపరచుట చాలా ప్రాముఖ్యమైనది. ప్రేమ, భక్తి, మరియు దయ అనేవి క్రైస్తవ సహవాసములో భాగాలు. ఈ ప్రేమను చూపించుట మరియు వ్యక్తపరచుటయనేది ఈ వైఖరిని మరియు భావాలను సాధారణముగా విస్తరించుట లేదా పెంపొందించుటయగును. మీ సహోదరి సహోదరులను ప్రేమించుడి, మరియు వారికి ఆ విషయము తెలుపుడి!

హృదయములోని కోరికలు మరియు ఆలోచనలనేవి ఎలప్పుడూ వాస్తవములవ్వవు. తాను తిరిగి థెస్సలొనీకయా సంఘమును దర్శించాలనే పౌలు యొక్క ఆలోచన విషయములో యిది వాస్తవమే. తాత్కాలికంగా సాతాను అడ్డువేయగలిగింది. అయితే దేవుని పిల్లలకు సాతను యొక్క హద్దులనేవి ఎల్లప్పుడూ తాత్కాలికములే. పౌలు, సిల్వాను మరియు తిమోతియు ఈ జీవితములోనైన లేదా రానున్న జీవితములోనైన క్రీస్తునందు విశ్వాసులైనవారిని కలుసుకొనగలరు, సాతాను వారిని ఆపలేదు.

కొంతమంది ప్రజలు, తమ చుట్టూ ఉన్న వాతావరణమునుండి తమకు కావలసిన మార్గదర్శకత్వాన్ని లేదా సూచనలను వెతుకుతుంటారు. అనుకూలమైన వాతవారణముంటే అది దేవుడు కోరినట్లుగా చేయుటకైన అవకాశమని, లేదా అతడు ప్రతికూలమైన స్థితి, దుర్దశ మొదలగునవి సంభవిస్తే అది దేవుని యొక్క తిరస్కరణకు సూచనయని అనుకుంటారు. అయితే యిది బైబిల్ భావము కాదు. ఆయన బయలుపరచబడిన వాక్యము ద్వారా మనము నడిపించబడాలని దేవుడు కోరుకొనుచున్నాడు. ఖచ్చితముగా మనము దేవుని సంకల్పమును నెరవేర్చుటకైన అవకాశములను కలిగియుందుము. కానీ చెడు చేయునట్లుగాను లేదా అన్యాయమైన అవకాశములచే కూడ శోధించబడతాము. వాస్తవమేమనగా, ఒక దేశములో మిషనరీలు సువార్త ప్రకటించుటకు ప్రయత్నాలను ఆటంకపరచినట్టయితే దాని అర్థము దేవుడు వారు అక్కడ సువార్త ప్రకటించాలని కోరుకొనుటలేదని అర్థముకాదు. ఎప్పటివరకైతే దేవుడు మంచి మరియు చెడులను ఎన్నిక చేసుకొనుటకు అనుమతిస్తాడో, కొందరు చెడును ఎన్నిక చేసుకొందురు కాబట్టి, తన ప్రజలచే దేవుని పని వ్యతిరేకించబడును.

చెడు చేయుటకును లేదా మంచి చేయకుండునట్టు విఫలమగునట్టుగా

బలవంతపరుచునట్టు ఎన్నడును మీ వాతావరణమును లేదా చుట్టూ ఉన్న పరిస్థితులను అనుమతించకుడి! పరిస్థితి ఏమైనప్పటికిని, దేవుని వాక్యమును అనుసరించుడి. దేవుని వాక్యము మనకు ప్రత్యాన్నమయమును అందించినప్పుడు మనము ప్రత్యామయమును స్వీకరించి దేవునికి అంగీకారమైన వారముగాయుండవలెను. యింకొకవైపు, దేవుని వాక్యము మనకు ఒక అవకాశమును కల్పించినప్పుడు, వ్యతిరేకత ఉన్నప్పటికి కూడ, మన ముందున్న దేవుని యొక్క ఆ ఒక్క మార్గమును అనుసరించాలి.

వ్యతిరేకతయనేది మనము కోరుకున్న మార్గములో ప్రేమను వ్యక్తపరచకుండునట్లు చేయును. క్రైస్తవులముగా మనము చేయవలసినది చేయకుండునట్లు కష్టాలు మనలను ఆటంకపరచుటకు అనుమతించరాదు. క్రైస్తవునికి ఎక్కడైతే జీవముండునో అక్కడే ప్రేమయుండును!

### తిరిగి కలుసుకొనుటకై నిరీక్షించుడి (2:19, 20)

ఒక క్రైస్తవునికి, వెనుకంజ వేయుట అనేది తాత్కాలికమైనది; సమస్త సమస్యలన్నియు తుదకు అధిగమించబడుతాయి. యేసు అందరికిని ప్రభువైయున్నాడు. ఆయన శత్రువులందరిని – చివరకు మరణమును కూడ నశింపజేయును (1 కొరింథీయులకు 15:23-26). దేవుని యొక్క యితర విశ్వాసులైన పిల్లలనుండి మనము కలిగియున్న ఎడబాటు కేవలము తాత్కాలికమైనది, ఎందుకనగా మన తోటి క్రైస్తవులతోను మరియు యేసుతోను మన యొక్క గొప్ప కలయిక మనకొరకు ఎదురుచూస్తుంది.

2వ అధ్యాయము యొక్క ముగింపు యేసు యొక్క రాకడపై కేంద్రీకృతమైయున్నది (2:19, 20). అది దేవుని మార్గమునుండి తప్పిపోయిన వారికిని లేదా మందగించిన క్రైస్తవులను హెచ్చరిక చేయు పెద్ద బెత్తము వంటిది కాదు. ఈ క్రైస్తవులను గూర్చి వారి ఉపదేశకులు కలిగియున్న బలమైన భావాలను తెలుపునట్లుగా వారు క్రీస్తు రాకడను గూర్చి ప్రస్తావించి వారిని ప్రోత్సహించిరి. యేసు రాకడయనేది వారు తిరిగి ఈ క్రైస్తవులతో కూడ ఏకముచేయబడుటకైన అవకాశముగా ఉండును. ముత్యములు పొదిగిన ద్వారములు ఎంతో అద్భుతముగా ఉండును. బంగారు వీధులు ఆశ్చర్యకరముగా ఉండును, కానీ దేవునితోను మరియు ఆయన ప్రజలతోను ఉండుట అందరినికి ఎంతో గొప్పదైన సంతోషముగాను మరియు గౌరవముగాను ఉండను!

ఈ ఉపదేశకులేమి చెప్పుచున్నారు? “యేసు మరలా వచ్చుచున్నాడని చెప్పుచున్నారు! దానిని గూర్చి మనమెంతో ఉత్తేజీతులమైతిమి! ఎందుకు? మేము మిమ్మునందరిని చూసెదము మరియు ఎల్లప్పుడను మీతో యుందుము! మేము మిమ్మును గూర్చి ఏమని భావించుచున్నామో మీకు తెలియాలని కోరుకుంటున్నాను, కాబట్టి మీరు తెలసుకొనునట్లు మీకు వ్రాయుచున్నాము!”

మనము మన తోటి క్రైస్తవులకు సహాయము చేయుటకు ప్రయత్నించుచున్న విధానములో యిది మనకెంతో గొప్ప మాదిరియే. “నేను నీతో కూడ పరలోకములోయుండుటకై ఎదురు చూస్తున్నాను!” అని మనము తరచూ మన విద్యార్థులతో గాని శ్రోతలతో గాని చెప్పినట్టయితే అది ఎంత గొప్ప ప్రోత్సాహకరముగా ఉండును. “నేను మీతో ఎల్లప్పుడు ఉండునట్టుగా యేసు మరలా రావాలని కోరుకొనుచున్నాను!” అని చెప్పే సహోదరి లేదా సహోదరుని గాని

కలిగియుండుట ఎంత గొప్ప ప్రోత్సాహకరముగా ఉండునో!

## ముగింపు

ఉపదేశకులనేవారు వారి శ్రోతలతోను మరియు విద్యార్థులతోను వారికిగల సంబంధమును గూర్చిన చింత కలిగియున్నట్టయితే ఆ సంఘము ఎంతో బలమైనదిగా ఉండును. విద్యార్థులు వారి యొక్క ఉపదేశకుల బోధకు స్పందించి, వారు వారి యొక్క మాదిరిని అనుసరించాలనుకుంటున్నారని వారి బోధకులకు తెలియనిచ్చినట్టయితే బోధకులు ఎంతగానో ప్రోత్సహించబడుదురు. యితరులలోని యిబ్బందికరమైన పరిస్థితులను చూచుటకు బదులు వారిలోని విశ్వాసపు మాదిరిని చూడగలిగినట్టయితే తోటి క్రైస్తవులు ఎంతగానో ప్రోత్సహించబడుదురు.

ఈ రెండవ అధ్యాయములోని ఈ వచనములు, క్రైస్తవుల మధ్య బలమైన సంబంధమును కొనసాగించుటకును మరియు అభివృద్ధి చేసుకొనుటకైన ఒక అంతరదృష్టిని అందించుచున్నది. ఎలా సంబంధాలు ప్రారంభమైనవో మరియు ఎలా ఈ ఉపదేశకులు తమ స్నేహమును అభివృద్ధి చేసుకొనుటకు కొనసాగించిరో దానిని చదువుట క్రీస్తునందున్న మన సహోదరులతో గల సంబంధమును బలపరచుటకైన మార్గములను అందించగలదు. దేవుని యొక్క కుటుంబమును మన కుటుంబముగా చేసుకొనినప్పుడు, ఈ ఆనందము యొక్క అనుభవము మనదగును.